https://srivaddipartipadmakar.org/



శ్రీ మహాగణాధిపతయే నమః                శ్రీ గురుభ్యోనమః                శ్రీ మహాసరస్వత్యై నమః









### శ్రీ ప్రణవపీఠాధిపతి, త్రిభాషామహాసహస్రావధాని

## బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురుదేవులు

### అందించిన శ్రీ గరుడపురాణాంతర్గత

# విషక్రిములు, విషరోగముల ఉపశమన మంత్రం

## ఫలశ్రుతి

భయంకరమైన విషములు విషరోగములు, విషక్రిములు, కొత్త కొత్తగా వచ్చే రోగములు, మనల్ని ఏమీ చేయకుండా ఉండాలంటే, మనం ఆరోగ్యం పొందాలంటే ఈ మంత్రాన్ని జపించండి. ఈ మంత్రం మామూలు మంత్రం కాదు. భయంకరమైన విషవాయువుల వల్ల ప్రాణం పోతున్నవాణ్ణి కూడా రక్షించే గొప్పమంత్రం. విషక్రిములు, విషరోగములు మన జోలికి రాకుండా ఉండడానికి ఈ మంత్రాన్ని పఠించాలి.

ఈ మంత్రమును ప్రయోగించేటప్పుడు, మంత్రమునకు అధిష్ఠానదేవతయైన పార్వతీదేవిని తలచుకుని, అమ్మా ఓ జగన్మాతా, నువ్వు శివుని హృదయములో ఉంటావు. నీ రూపం రౌద్రం, నిన్ను రౌద్రి అంటారు. నీ ముఖము అగ్నిలా ప్రకాశిస్తుంది. నీ నడుమునకు చిన్న చిన్న గంటలున్న వడ్డాణం ఉంటుంది. నువ్వు సకలప్రాణులకు ఇష్టురాలివి. సర్పాలకు విషరూపిణివి. నీ పేరు విరథనారాయణి. నీకే శుకముండ అని పేరు. చెవులకు శంఖువులు ధరిస్తావు. విశాలమైన ముఖము కలిగిన దానివి. భయంకర ప్రచండ స్వభావము కలదానివి. అని ఈ మంత్రమునకు అర్థము.

స్వయంగా విష్ణువు గరుత్మంతునకు చెప్పిన ఈ మంత్రమును అనుష్ఠానం చేసినవాని శరీరములో ఎటువంటి విషం ఉన్నా తక్షణమే పటాపంచలవుతుంది. కాలుష్యవిషం, సర్పవిషం, ఆహారవిషం తొలగిస్తుంది. యాత్రలకు బయలుదేరేముందు ఈ మంత్రం చదువుకోవాలి. ప్రారబ్ధకర్మలను కూడా తొలగిస్తుంది. సకలరోగాలను తొలగించే శక్తి గల దివ్య ఔషధం ఈ మంత్రం.

ఈ మంత్ర జపం చేస్తూ రోగం ఉన్నవాడిని తాకితే రోగి యొక్క రోగం తొలగిపోతుంది. రోజుకు మూడుసార్లు కాని ఐదుసార్లు కాని ఈ మంత్రం జపంచేసి ఆ తరువాత ఈ జపశక్తి రోగులకు ధారపోస్తే రోగులు బాగుపడతారు. గరుడపురాణంలో ఇరవైఏడవ అధ్యాయంలో విషానికి విరుగుడు అయిన ఈ మంత్రాన్ని ఇచ్చారు. ఇది అందరినీ రక్షించుగాక.

"ఓం కణి చికీణి కక్వాణీ చర్వాణీ భూతహారిణీ ఫణివిషిణి,
విరథ నారాయణి, ఉమే, దహ దహ హస్తే చండే రౌద్రే,
మాహేశ్వరి, మహాముఖి జ్వాలాముఖి, శంకుకర్ణి,
శుకముండే, శత్రుం హనహన సర్వనాశిని స్వేదయ
సర్వాంగశోణితం తన్నిరీక్షసి మనసా దేవి !
సమ్మోహయ, సమ్మోహయ, రుద్రస్య హృదయే జాతా
రుద్రస్య హృదయే స్థితా ! రుద్రో రౌద్రేణ రూపేణ త్వం
దేవి రక్ష రక్ష మాం హ్రూం మాం హ్రూం ఫఫఫ ఠఠ
స్కందమేఖలా బాలగ్రహశత్రువిషహారీ ఓం శాలే మాలే
హర హర విషోంకారరహివిషవేగే హాం హాం శవరి హుం
శవరి ఆకౌలవేగేశే, సర్వే వించమేఘమాలే సర్వనాగాది విషహరణమ్."

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు                బలం గురోః ప్రవర్ధతాం                సమస్త లోకాః సుఖినో భవంతు

https://youtube.com/c/BrahmasriVaddipartiPadmakarOfficial